## కొండల్లో మ్యాగీ అమ్మి రోజుకు రూ.21,000 సంపాదన! వైరల్ వీడియోతో నెటిజన్ల షాక్



ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఒక యువకుడు హిమాచల్ లేదా ఉత్తరాఖండ్ వంటి అందమైన పర్వత ప్రాంతాల్లో రోడ్డు పక్కన మ్యాగీ స్టాల్ నడుపుతున్నాడు. కేవలం మ్యాగీ వండటం, వడ్డించడమే కాదు.. తన సంపాదన వివరాలను కూడా.. మనం ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువైనప్పుడు లేదా జీతం చాలనప్పుడు సరదాగా ఒక మాట అంటుంటాం.. "ఇవన్నీ వదిలేసి ఎక్కడైనా టీ కొట్టు పెట్టుకుంటే హాయిగా ఉంటుంది" అని. కానీ, ఒక యువకుడు అదే ఆలోచనను నిజం చేసి చూపిస్తున్నాడు. కేవలం మ్యాగీ నూడుల్స్ అమ్ముతూ అతను సంపాదిస్తున్న అంకెలు చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే!

**అసలేం జరిగింది?**

ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఒక యువకుడు హిమాచల్ లేదా ఉత్తరాఖండ్ వంటి అందమైన పర్వత ప్రాంతాల్లో రోడ్డు పక్కన మ్యాగీ స్టాల్ నడుపుతున్నాడు. కేవలం మ్యాగీ వండటం, వడ్డించడమే కాదు.. తన సంపాదన వివరాలను కూడా ధైర్యంగా బయటపెట్టాడు. ఒక సాధారణ ఉద్యోగి నెలకు సంపాదించే మొత్తాన్ని అతను కేవలం ఒక్క రోజులో సంపాదిస్తున్నట్లు ఆ వీడియోలో పేర్కొన్నాడు.

**లెక్కలు చూస్తే మైండ్ బ్లాక్**

ఆ యువకుడు ఒక ప్లేట్ మ్యాగీని రూ.70 కి విక్రయిస్తున్నాడు. పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఒక రోజులో సుమారు 300 నుండి 350 ప్లేట్ల వరకు అమ్ముడవుతాయట. ఈ లెక్కన చూస్తే, ఒకే రోజులో అతని గల్లా పెట్టెలోకి రూ.21,000 వచ్చి చేరుతున్నాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఇక చాలు.. నేను కూడా ఉద్యోగానికి రిజైన్ చేసి కొండల్లో మ్యాగీ అమ్ముకుంటా" అని కొందరు.. "మనం అనవసరంగా చదువుకుని ఆఫీసుల్లో కూర్చుంటున్నాం, ఇదే బెస్ట్ బిజినెస్" అని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.

**ఇది కనిపించినంత సులభమా?**

రోజుకు రూ.21 వేలు అంటే నెలకు లక్షల్లో సంపాదన అని మనం లెక్కలు వేయవచ్చు. కానీ, పర్వత ప్రాంతాల్లో వ్యాపారం చేయడం అనుకున్నంత సులభం కాదు. పర్యాటక సీజన్‌లో మాత్రమే ఇలాంటి ఆదాయం ఉంటుంది. మిగిలిన రోజుల్లో బోణీ అవ్వడం కూడా కష్టమే. చలి, వర్షం లేదా మంచు కురిసినప్పుడు అక్కడ మనుగడ సాగించడం సవాలుతో కూడుకున్న పని. వేల అడుగుల ఎత్తులో సరుకులు తెచ్చుకోవడం, గంటల తరబడి నిలబడి వండటం సామాన్యమైన విషయం కాదు. ఏది ఏమైనా, ఈ వీడియో మాత్రం ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## సామాన్యులపై ధరల వాత మళ్లీ పెరగనున్న నిత్యవసరాల ధరలు వంటింటి బడ్జెట్‌కు చిల్లు!




ఒకవైపు సామాన్యుడికి పెట్రోల్, డీజిల్ ధరల భయం పొంచి ఉండగా, మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం 'గోరుచుట్టుపై రోకలిపోటు'లా మారింది. వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైతే, ఈ ద్రవ్యోల్బణ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది... ప్రముఖ ఎఫ్.ఎమ్.సి.జి దిగ్గజం డాబర్ ఇండియా షాకింగ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2027) మొదటి త్రైమాసికం నుంచి తమ ఉత్పత్తుల ధరలను పెంచే యోచనలో ఉన్నట్లు కంపెనీ సంకేతాలిచ్చింది. కేవలం డాబర్ మాత్రమే కాదు, హిందుస్థాన్ యూనీలీవర్ నెస్లే, బ్రిటానియా వంటి దిగ్గజ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనించేలా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి సరుకుల ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు.

**ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు:**

పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు: ఇరాన్ అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ముడి చమురు సరఫరాకు ఆటంకం కలుగుతోంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరగడంతో పాటు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ మెటీరియల్ ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. బిస్కెట్లు, వంట నూనెలు, పాలు, కాఫీ, టీ పొడి వంటి ఉత్పత్తుల తయారీకి కావాల్సిన ముడి సరుకుల ధరలు నిలకడగా పెరగడం కంపెనీలపై భారాన్ని పెంచుతోంది.

**గ్రామీణ డిమాండ్ పెరగడం:**

గత కొన్ని త్రైమాసికాలుగా మందగించిన గ్రామీణ మార్కెట్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. అయితే, ఇదే సమయంలో ఖర్చులు పెరగడం వల్ల కంపెనీలు తమ లాభాలను కాపాడుకోవడానికి ధరల పెంపును అనివార్యం చేస్తున్నాయి.

**ఏయే ఉత్పత్తులపై ప్రభావం ఉండవచ్చు?**

మీ వంటింటి బడ్జెట్‌ను దెబ్బతీసేలా ఈ కింది వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది.

పర్సనల్ కేర్: సోపులు, షాంపూలు, డిటెర్జెంట్లు, టూత్ పేస్టులు.

ప్యాకేజ్డ్ ఫుడ్: బిస్కెట్లు, చిరుతిళ్లు , నూడుల్స్, చాక్లెట్లు.

**పానీయాలు: పాలు, టీ, కాఫీ, సాఫ్ట్ డ్రింక్స్.**

ఒకవైపు సామాన్యుడికి పెట్రోల్, డీజిల్ ధరల భయం పొంచి ఉండగా, మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం 'గోరుచుట్టుపై రోకలిపోటు'లా మారింది. వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైతే, ఈ ద్రవ్యోల్బణ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

## EPFO లబ్ధిదారులకు సూపర్ గుడ్‌న్యూస్.. ఇకపై పీఎఫ్ విత్‌డ్రా మరింత ఈజీ



















ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తన కోట్లాది మంది చందాదారుల కోసం సరికొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. భవిష్యత్ అవసరాల కోసం దాచుకునే పీఎఫ్ నిధులను ఇకపై నేరుగా ఏటీఎం లేదా యూపీఐ ద్వారా విత్ డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించబోతోంది. ఇది ఎప్పుడు అమల్లోకి రానుంచి ఏటీఎం, లేదా యూపీఐ యాప్ ద్వారా డబ్బులు ఎలా విత్‌డ్రా చేసుకోవాలో తెలుసుకుందాం పదండి.

తన చందాదారుకలు ఈపీఎఫ్‌లో గుడ్ న్యూస్ చెప్పింది. ప్రస్తుతం ఉన్న వ్యవస్థను మరింత ఆధునీకరిస్తూ 'ఈపీఎఫ్ఓ 3.0' పేరుతో ఈ అప్‌గ్రేడ్ ప్రక్రియను వేగవంతం చేసింది. మే నెల చివరి నాటికి ఏటీఎం, యూపీఐ ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీనికోసం చందాదారులకు ప్రత్యేకమైన ఏటీఎం కార్డులను కూడా ప్రభుత్వం పంపిణీ చేయనుంది.

**1 / 6**

అయితే ఈ విధానంలో కొన్ని పరిమితులను కూడా ఈపీఎఫ్‌వో విధించింది. చందాదారులు తమ పీఎఫ్ ఖాతాలో ఉన్న మొత్తం నిల్వలో కేవలం 50 శాతం వరకు మాత్రమే ఈ పద్ధతిలో తీసుకోవడానికి వీలుంటుందని పేర్కొంది. అత్యవసర సమయాల్లో కార్యాలయాల చుట్టూ తిరగకుండా తక్షణమే నగదు పొందేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.

**2 / 6**

ఈ సదుపాయాన్ని పొందాలనుకునే వారు తమ యూఏఎన్ నంబర్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవాలని ఈపీఎఫ్‌వో వర్గాలు చెబుతున్నాయి. అలాగే బ్యాంకు ఖాతా, ఇతర వ్యక్తిగత గుర్తింపు కార్డుల వివరాలు పీఎఫ్ ఖాతాతో అనుసంధానం చేసి ఉండడం తప్పనిసరి అని పేర్కొంది. ఈ నిబంధనలు పాటించిన వారికి మాత్రమే ఏటీఎం ద్వారా నగదు తీసుకునే అవకాశం లభిస్తుంది.

**3 / 6**

గతంలో పీఎఫ్ నగదు విత్ డ్రా చేసుకోవాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. కానీ ఈ కొత్త టెక్నాలజీ వల్ల సామాన్య ఉద్యోగులకు ఆర్థిక పరమైన ఇబ్బందులు తగ్గుతాయని నిపుణులు భావిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే ఉద్దేశంతోనే యూపీఐ ఆప్షన్‌ను కూడా ఇందులో చేర్చారు.

**4 / 6**

ఈపీఎఫ్ఓ తీసుకుంటున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది వేతన జీవులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. అకస్మాత్తుగా డబ్బు అవసరమైనప్పుడు ఈ ఏటీఎం కార్డులు సంజీవనిలా పనిచేస్తాయని భావిస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి స్థాయి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయనుంది.

**5 / 6**

సాంకేతికతను వాడుకుంటూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.

## వడాపావ్ అమ్మితే నెలకు రూ. 2 లక్షలా..! సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కంటే ఎక్కువే.. షాకింగ్ నిజాలు!



వడా పావ్ అమ్మేవారి ఆదాయం చాలా వరకు వారి అమ్మకాలపై ఆధారపడి ఉంటుంది. అంటే, అమ్మకాలు ఎంత ఎక్కువగా ఉంటే, వారు అంత ఎక్కువ డబ్బు సంపాదిస్తారు. ఈరోజు మనం వడా పావ్ వ్యాపారం గురించి పూర్తిగా తెలుసుకుందాం.. మనం సాధారణంగా రోడ్డు పక్కన బండి మీద వడాపావ్ అమ్మే వారిని చూసి, వారు కేవలం రోజు గడవడానికి మాత్రమే సంపాదిస్తారని అనుకుంటాం. కానీ, అసలు విషయం తెలిస్తే మీరు షాక్ అవుతారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక కథనం ప్రకారం, ముంబై వంటి నగరాల్లో ఒక సాధారణ వడాపావ్ విక్రేత సంపాదన పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఎంబీఏ గ్రాడ్యుయేట్ల జీతం కంటే ఎక్కువగా ఉంది.సంపాదన లెక్కలు ఇలా ఉన్నాయి: రోజువారీ అమ్మకాలు: ఒక రద్దీగా ఉండే ప్రాంతంలో సగటున రోజుకు 600 నుండి 1000 వరకు వడాపావ్‌లు అమ్ముడవుతాయి. ఒక్కో వడాపావ్ ధర రూ. 15 నుండి రూ. 20 వరకు ఉంటుంది. రోజువారీ ఆదాయంను పరిశీలిస్తే సగటున ఒక రోజుకు రూ. 9,000 నుండి రూ. 10,000 వరకు గల్లా పెట్టెలోకి వస్తుంది. నెలవారీ లాభం గురించి చూస్తే.. ముడి సరుకులు, గ్యాస్, కార్మికుల ఖర్చులు అన్నీ పోను, ఒక విజయవంతమైన వడాపావ్ విక్రేత నెలకు రూ. 2 లక్షల నుండి రూ. 2.5 లక్షల వరకు నికర లాభం సంపాదిస్తున్నారు. అంటే ఏడాదికి వీరి ఆదాయం దాదాపు రూ. 24 లక్షల పైమాటే. కష్టపడే తత్వం, రుచి,సరైన లోకేషన్ ఉంటే చిన్న వ్యాపారమే అయినా అది కార్పొరేట్ ఉద్యోగాల కంటే మిన్న అని రూనిపిస్తోంది ఈ వ్యాపారం. వడా పావ్‌తో పాటు ఉల్లిపాయ కూర, పాలకూర కూర వంటి ఇతర రకాల వంటకాలను కూడా అమ్మితే, వడా పావ్ అమ్మేవారి ఆదాయం మరింత పెరుగుతుంది. ఈ విధంగా, రోజుకు 400 నుండి 500 వడా పావ్‌లు అమ్మే వ్యక్తి 5 వేల రూపాయల ఆదాయం సంపాదించగలడు.

## ఫ్రీగా నెట్‌ఫ్లిక్స్, ప్రైమ్ వీడియో, హాట్‌స్టార్ జియో సూపర్ రీఛార్జ్ ప్లాన్!




రిలయన్స్ జియో కొత్త 749 పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ను ప్రీమియం వినియోగదారుల కోసం ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లో 100జీబీ డేటా, అపరిమిత 5జీ, అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్లు ఉచితం. అధిక డేటా, ఓటీటీ వినియోగం ఉన్న వారికి, కుటుంబ సభ్యులకు అదనపు సిమ్‌లతో ఈ ప్లాన్ ఎంతో ప్రయోజనకరం. రిలయన్స్ జియో తన ప్రీమియం వినియోగదారుల కోసం ఆకర్షణీయమైన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ను అందిస్తోంది. రూ.749 ధరతో లభిస్తున్న ఈ ప్లాన్‌లో మొబైల్ సేవలతో పాటు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్లు కూడా ఉచితంగా లభిస్తున్నాయి. ముఖ్యంగా సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, లైవ్ స్పోర్ట్స్ ఎక్కువగా చూసే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, నెలకు 100జీబీ హైస్పీడ్ డేటా అందుతుంది. అర్హత గల స్మార్ట్‌ఫోన్‌లలో అపరిమిత 5జీ డేటా సదుపాయం కూడా ఉంటుంది. ఒకవేళ 100జీబీ డేటా పూర్తయితే, అదనంగా ప్రతి జీబీకి రూ.10 చొప్పున వసూలు చేస్తామని జియో తెలిపింది.ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణ ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు. వినియోగదారులకు నెట్‌ఫ్లిక్స్ బేసిక్ ప్లాన్, అమెజాన్ ?ప్రైమ్ వీడియో ప్రైమ్ లైట్ సబ్‌స్క్రిప్షన్, అలాగే జియో హాట్‌స్టార్ మెంబర్‌షిప్ ఉచితంగా లభిస్తాయి. దీంతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, టీవీ షోలు, లైవ్ క్రికెట్ మ్యాచ్‌లు వంటి కంటెంట్‌ను అదనపు చార్జీలు లేకుండా వీక్షించవచ్చు. కుటుంబ వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని జియో ఈ ప్లాన్‌లో అదనపు సిమ్ సదుపాయాన్ని కూడా అందిస్తోంది. ప్రధాన ఖాతాకు మూడు అదనపు సిమ్ కార్డులను జోడించుకోవచ్చు. ప్రతి అదనపు సిమ్‌కు నెలకు రూ.150 చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఒకే బిల్లులో కుటుంబ సభ్యులందరి మొబైల్ సేవలను నిర్వహించడం సులభమవుతుంది. అయితే ప్లాన్ ధర రూ.749 అయినప్పటికీ దీనికి జీఎస్టీ అదనంగా వర్తిస్తుంది. కాబట్టి నెలవారీ బిల్లు కొంత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సాధారణ బడ్జెట్ వినియోగదారుల కంటే ఎక్కువ డేటా, ఎక్కువ ఓటీటీ వినియోగం ఉన్న వారికి ఈ ప్లాన్ ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని టెలికాం విశ్లేషకులు చెబుతున్నారు. స్ట్రీమింగ్ వినోదం, 5జీ డేటా, కుటుంబ కనెక్టివిటీ కలిపి సర్వీస్ కోరుకునే వారికి జియో ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ఒక ఆకర్షణీయమైన ఎంపికగా మారుతోంది.

## కొత్త బిజినెస్ స్టార్ట్ చేద్దాం అనుకుంటున్నారా? ముందుగా ఈ 3 విషయాలు తెలుసుకోండి!




కొత్త వ్యాపారం ప్రారంభించే వారికి మూడు కీలక అంశాలు విజయాన్ని అందిస్తాయి. మార్కెట్ డిమాండ్‌ను అర్థం చేసుకోవడం, బలమైన ఆర్థిక ప్రణాళికను సిద్ధం చేసుకోవడం, మరియు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా వినియోగదారులను చేరుకోవడం అత్యంత ముఖ్యం. సరైన అవగాహన, వ్యూహాత్మక ప్రణాళికలతో నష్టాలను తగ్గించుకొని, వ్యాపారంలో స్థిరపడవచ్చు.స్వంత వ్యాపారం ప్రారంభించాలని చాలా మంది కలలు కంటుంటారు. ఉద్యోగానికి బదులుగా వ్యాపారంలో స్థిరపడాలని యువతలో ఆసక్తి కూడా వేగంగా పెరుగుతోంది. అయితే సరైన ప్రణాళిక లేకుండా బిజినెస్ ప్రారంభిస్తే ప్రారంభ దశలోనే నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని వ్యాపార నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్త వ్యాపారం మొదలుపెట్టే ముందు కనీసం మూడు కీలక అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు. మొదటిగా మార్కెట్ డిమాండ్‌ను తెలుసుకోవడం అత్యంత ముఖ్యం. చాలా మంది తమకు నచ్చిన వ్యాపారాన్ని ప్రారంభిస్తారు కానీ వినియోగదారులకు నిజంగా ఆ ఉత్పత్తి లేదా సేవ అవసరమా అనే విషయాన్ని పరిశీలించరు. మార్కెట్లో ఇప్పటికే ఉన్న పోటీ, వినియోగదారుల అభిరుచులు, ధరల పరిస్థితి వంటి అంశాలను ముందుగానే అధ్యయనం చేయాలి. చిన్న స్థాయిలో సర్వే చేయడం, స్థానిక మార్కెట్‌ను పరిశీలించడం వల్ల భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను తగ్గించుకోవచ్చు. రెండవది ఆర్థిక ప్రణాళిక. ప్రారంభ పెట్టుబడి మాత్రమే కాదు, వ్యాపారం లాభాల్లోకి వచ్చే వరకు అవసరమయ్యే ఖర్చులను కూడా లెక్కలోకి తీసుకోవాలి. చాలా వ్యాపారాలు మొదటి ఏడాదిలోనే ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటాయి. అద్దె, ఉద్యోగుల జీతాలు, ముడి సరుకు, మార్కెటింగ్, విద్యుత్ బిల్లులు వంటి నెలవారీ ఖర్చులపై స్పష్టమైన అంచనా ఉండాలి. అవసరమైతే అత్యవసర నిధిని కూడా సిద్ధంగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మూడవది డిజిటల్ ప్రెజెన్స్, మార్కెటింగ్. ప్రస్తుతం చిన్న వ్యాపారాలు కూడా సోషల్ మీడియా, గూగుల్, వాట్సాప్ మార్కెటింగ్ ద్వారా వేగంగా ఎదుగుతున్నాయి. కేవలం షాప్ తెరవడం సరిపోదు. వినియోగదారులకు మీ వ్యాపారం గురించి తెలియజేయడానికి డిజిటల్ ప్రమోషన్ కీలకంగా మారింది. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు చిన్న వ్యాపారాలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం అందిస్తున్నాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com